## ఎమ్మెల్యే సత్యంకు ఎమ్మెల్యే గాంధీ పరామర్శ



మియాపూర్, జూలై 4 : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఇటీవల అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం అల్వాల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యంను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట సీపీఎం నేత చల్లా శోభన్ ఉన్నారు.

**ఎమ్మెల్యేను పరామర్శించిన కార్పొరేటర్**

చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య రూపాదేవి ఇటీవల అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకోగా..అల్వాల్‌లోని ఎమ్మెల్యే నివాసానికి కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ గురువారం వెళ్లారు. రూపాదేవి చిత్రపటం వద్ద నివాళులర్పించి ఎమ్మెల్యే సత్యంను పరామర్శించారు. కార్పొరేటర్ వెంట సమ్మారెడ్డి, శివరాజ్, గోపి, మున్నా,నరేందర్, పోశెట్టి, నాగేశ్, అనిల్, రవీందర్, రాజు ఉన్నారు.

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన నూతన జడ్సీ

మియాపూర్, జూలై 4: శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్‌రెడ్డి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జడ్సీకి ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 4 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 43,వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 70, బజ్జి మిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజి 35, ఫ్రెంచ్ బీన్స్ 105, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 23, దొండ 20, చిక్కుడు 75, గోరుచిక్కుడు 50, బీట్‌రూట్ 25, క్యాప్సికం 70, ఆలుగడ్డ 37, కీరా 22, దోసకాయ 25, సొరకాయ 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 55, ఉల్లిపొరక 75, ఉల్లిగడ్డ 38, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 37, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 40, గుమ్మడికాయ 30గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

అల్లాపూర్, జూలై 4: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. గురువారం వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో డివిజన్ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కార్పొరేటర్ సబీహాబేగంతో కలిసి పెండింగ్‌లో అభివృద్ధిలో పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెరువుల్లో గుర్రపుడెక్క ఏపుగా పెరిగిపోవడం వలన దోమల సమస్య అధికమవుతుందని, ఎప్పటిప్పుడు పిచికారీ చేయడంతోపాటు గుర్రపుడెక్కను కూడా తొలగించాలని ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా, నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ విభాగం అధికారులకు సూచించారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కావాల్సిన నిధుల కోసం ప్రణాళికను రూపొందించాలని అధికారులను కోరారు. అందుకోసం కావాల్సిన నిధులు సంబంధిత మంత్రులను కలిసి తీసుకొస్తానని, ఇక ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, లింగాల అయిలయ్య, వీరారెడ్డి, నాగులసత్యం, పిల్లి తిరుపతి, పార్వతమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

# వంగవీటి మోహన్ రంగా సేవలు మరువలేనివి



కేపీహెచ్‌బీకాలనీలో వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**ఎమ్మెల్యే కృష్ణారావు**


కేపీహెచ్‌బీకాలనీ/మియాపూర్/దుండిగల్, జూలై 4: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వంగవీటి మోహన్ రంగా చేసిన సేవలు మరువలేనివని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్‌లో వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ బాబురావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వంగవీటి మోహన్ రంగా పోరాటాలు చేశారని.. ఆయన పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటుపల్లి భరత్‌కుమార్, బసల శ్రీనివాస్‌రావు (బీఎస్ఆర్), అడుసుమల్లి వెంకటేశ్వర్‌రావు, ఎల్.రాజా, బుట్టో రాంబాబు, కాపు యువజన సంఘం నేతలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్‌ఆరోరా, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, రంగమోహన్, పులిమురళి,రాజేశ్‌రాయ్, వలవలనాయుడు తదితరులున్నారు.

■ కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, దినేశ్‌కుమార్, గంధం రాజు, అరవింద్‌రెడ్డి, పొడుగు అప్పారావు, చున్నుపాషా, మేకల మైకల్, సంజీవరావు, రేష్మా, తదితరులు ఉన్నారు.


■ కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి కూకట్‌పల్లి జనసేనా ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొల్లా శంకర్, దయాకర్, ప్రసాద్, మోహన్ తదితరులు ఉన్నారు.

■ మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే గాంధీ గురువారం ఆవిష్కరించారు. ఆయన జయంతి రోజును పురస్కరించుకుని విగ్రహం ఏర్పాటుతో పాటు పేదలకు అన్నదానం చేయడం సంతోషకరమని, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మోహన్ రంగా గుర్తింపు పొందారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

■ దుండిగల్ : గాజులరామారంలోని రంగా సర్కిల్ వద్ద గురువారం వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సూరారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రవికాంత్, రామకృష్ణ, ఆనంద్ సాయి, వేణు, సత్యారావు, ప్రసాద్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీలో వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న జనసేన నేతలు ప్రేమ్‌కుమార్, శంకర్ తదితరులు



కేపీహెచ్‌బీ కాలనీలో వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్, శేరి సతీశ్ రెడ్డి, దినేశ్‌కుమార్ తదితరులు



వంగవీటి మోహన్ రంగా జయంతిలో పాల్గొన్న పుప్పాల భాస్కర్ తదితరులు

# అల్లూరి పోరాటం స్ఫూర్తి దాయకం



ఉషాముళ్లపూడి కమాన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ పద్మరాజు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్ డివిజన్ జేపీనగర్‌లో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



కేపీహెచ్‌బీ కాలనీలో అల్లూరి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

మియాపూర్/దుండిగల్/జీడిమెట్ల/కుత్బుల్లాపూర్, జూలై 4 : స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన వీరుడు అల్లూరి సీతారామరాజని, ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మన్యం ప్రజలలో స్వాతంత్ర్య విప్లవ బీజాలు నాటి ఉద్యమంలో పాల్గొనేలా చైతన్యపరిచిన ఘనుడన్నారు. అల్లూరి జయంతిని పురస్కరించుకుని హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి కమాన్ వద్ద అల్లూరి విగ్రహానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీనగర్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయుధ పోరాటంతోనే భారతదేశానికి బ్రిటీష్ వారి నుంచి విముక్తి లభిస్తుందని నమ్మి పోరాడారన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, క్షత్రియ ఫౌండేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

■ అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ దుండిగల్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాకలపూడి రంగరాయప్రసాద్, బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్ యాదవ్, నేతలు డా.ఎంఆర్ఎస్. రాజు, వేణుగోపాల్‌రాజు, రామకృష్ణంరాజు, సాయిరాజు, భాస్కర్‌రాజు, ప్రసాద్‌రాజు, లక్ష్మిపతిరాజు తదితరులు పాల్గొన్నారు.


■ జీడిమెట్ల :మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మాజీ కార్పొరేటర్ జి. సురేశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్షత్రియ సేవా సమితి జాయింట్ సెక్రటరీ ప్రదీప్ వర్మ మృతి తీరని లోటని, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.నర్సింహరావు,భిక్షపతి, గణేశ్, సంతోష్, శ్రీకాంత్, మనోజ్‌వర్మ, సూరిబాబు, దుర్గారావు, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

■ అల్లూరి సీతారామారాజు జయంతిని పురస్కరించుకుని విప్లవజ్యోతి అల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూరారం తెలుగుతల్లి నగర్‌లో అల్లూరి విగ్రహానికి విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ ప్రతినిధులు, క్షత్రియ యువకులు, అభిమానులు, పెద్దలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

■ కుత్బుల్లాపూర్ : అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని కొంపల్లిలో ఎన్‌సీఎల్ నార్త్‌కాలనీలో భారీ కటౌట్‌కు బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కో–కన్వీనర్ పొత్తూరి శివాజీరాజు పూలదండలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో రుద్రరాజు శ్రీనివాస్‌వర్మ, ఉదయ్, కుమార్, వరహాల రాజు, వెంకన్నబాబు, హరి తదితరులు పాల్గొన్నారు.

### మన్నె వీరుడు అల్లూరి : ఎమ్మెల్యే కృష్ణారావు


కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 4: మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో పార్కులో సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలొదిలిన మహనీయుడని కొనియాడారు. బ్రిటీష్ పాలకుల అఘాయిత్యాలపై ఎదురొడ్డి పోరాడి అసువులుబాశాడని, ఆ మహనీయుడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి, కో ఆర్డినేటర్ సతీశ్‌ఆరోరా, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, శ్యామలరాజు, వర్మా, రంగమోహన్, పాతూరి గోపి, రాజేశ్‌రాయ్, సాయిశ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ధనలక్ష్మి, దినేశ్, జాన్ మోజేస్ తదితరులున్నారు.



ప్రగతినగర్‌లోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్ తదితరులు



కొంపల్లి ఎన్‌సీఎల్‌నార్త్ కాలనీలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు భారీ కటౌట్‌కు నివాళులర్పిస్తున్న పొత్తూరి శివాజీరాజు, అభిమానులు



మియాపూర్‌లో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్



అల్లూరి సీతారామారాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ జి.సురేశ్‌రెడ్డి

## ■ చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా చర్యలు



చెరువుల్లోకి డ్రైనేజీ నీరు చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రత్యేక డైవర్షన్ చానళ్లను ఏర్పాటు చేసి డ్రైనేజీల్లోకి మళ్లించాలన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలు లేక్‌లు, రహదారులు, కాలనీల్లో పారిశుద్ధ్య పనులను జడ్సీ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులు పరిశుభ్రమైన నీటితో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విలువైన చెరువు స్థలాలు కబ్జాకు గురి కాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, చెరువు పరిసరాల్లో నివసించే వారు వ్యర్థాలను చెరువుల్లో వెయ్యవద్దని జడ్సీ ఉపేందర్‌రెడ్డి కోరారు. చెరువుల పరిరక్షణకు పర్యవేక్షక అధికారులు నిఘా పెట్టాలని, నిర్మాణ వ్యర్థాలు ఎవరూ డంప్ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ముంపు సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన సూచించారు. జడ్సీ వెంట డీసీ రజనీకాంత్‌రెడ్డి, డీఈ నళిని, డాక్టర్ నగేశ్ తదితరులు పాల్గొన్నారు. *– మియాపూర్, జూలై 4*

## ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా



ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌లో ఉన్న శివాలయం పునర్‌నిర్మాణ విషయమై ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలతో గురువారం ఆయన ఆలయ ప్రాంగణంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆలయం పునర్ నిర్మాణం, అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. *– దుండిగల్, జూలై 4*

## సీసీ రోడ్డు పనుల పరిశీలన



ఆల్విన్ కాలనీ డివిజన్ ఇంద్రహిల్స్, మహంకాళీ నగర్‌లలో రూ.50లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అన్ని కాలనీల్లో మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజల ఆశాజీవి వంగవీటి మోహన రంగా జయంతిని పురస్కరించుకుని కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ ఎల్లమ్మబండలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. *– మియాపూర్, జూలై 4*

## దొడ్డికొమరయ్య సేవలు చిరస్మరణీయం



రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా దొడ్డికొమరయ్య చేసిన పోరాటం చరిత్రాత్మకమని పలువురు నేతలు కొనియాడారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం జగద్గిరిగుట్టలో ఆయన వర్ధంతి ఘనంగా జరిపారు. అతిథులుగా నియోజకవర్గ అధ్యక్ష్య, కార్యదర్శులు బాలకృష్ణ, మల్లేశ్ హాజరై విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రతాప్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. *– జగద్గిరిగుట్ట, జూలై 4*

## జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



రాంగ్‌సైడ్‌లో వాహనాలు నడిపేవారు జరిమానాలకు సిద్ధంగా ఉండాలని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ అన్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూరారం చౌరస్తా, మల్లారెడ్డి హెల్త్‌సిటీ వద్ద గురువారం ట్రాఫిక్ పోలీసులు రాంగ్‌రూట్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్‌రూట్లో వస్తున్న 11 వాహనాలను గుర్తించి సీజ్ చేసి సూరారం పోలీసులకు అప్పగించారు. పలువురు రాంగ్‌రూట్ వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ యాదయ్య, సిబ్బంది పాల్గొన్నారు. *– దుండిగల్, జూలై 4*

## చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

దుండిగల్, జూలై4: చిరు వ్యాపారులకు అండగా ఉంటామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) అన్నారు. ప్రగతినగర్‌కు చెందిన పలువురు చిరు వ్యాపారులు గురువారం హన్మంత్‌రెడ్డి, కేఎస్ఆర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతోపాటు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వారు సంబంధిత అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## హుక్కా విక్రేతల అరెస్టు

మియాపూర్, జూలై 4 : మియాపూర్ ఠాణా పరిధిలో నిషేధిత హుక్కాను విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఘటన చోటుచేసుకున్నది. మియాపూర్ పోలీసులు గురువారం సాయంత్రం తెలిపిన వివరాల ప్రకారం... హఫీజ్‌పేట్ జిజె టవర్స్ సమీపంలోని లక్కి కలెక్షన్‌లో హుక్కాను విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఓల్డ్ సిటీకి చెందిన షేక్ మహ్మద్ జాహీద్(25), మహ్మద్ షోహెబ్‌లు వీటిని విక్రయిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్

అల్లాపూర్, జూలై 4 :అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ మహిళలను మోసం చేసిందని అల్లాపూర్ డివిజన్ బీజేపీ మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి పులిగొల్ల శ్రీలక్ష్మి అన్నారు. 18 ఏండ్లు దాటిన ఆడవాళ్లకు స్కూటీలు, రూ.5లక్షల హామీ కార్డు పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున మహిళలతో కలిసి ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.